
సాక్షి పశ్చిమగోదావరి

శనివారం : 16 : ఆగస్టు : 2025



నిండా ముంచిన గోస్తనీ

భారీ వర్షాలకు పెనుమంత్ర మండలంలో గోస్తనీ నది, గొంతేరు, భగ్గేశ్వరం మురుగు కాలువలు పొంగి పొర్లడంతో వందలాది ఎకరాలు నీటమునిగాయి. 8లో ▸



సేవలకు ప్రశంసలు

ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులు, సిబ్బందికి పంద్రాగస్టు వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందించారు. 8లో ▸



డివైడర్‌ను ఢీకొట్టి మృతి

డివైడర్‌ను బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన ఘటన ద్వారకాతిరుమల మండలంలో చోటుచేసుకుంది. 8లో ▸

న్యూస్‌రీల్

ప్రజాస్వామ్యం అపహాస్యం

మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం అర్బన్ : పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దౌర్జన్యంగా ఓట్లు వేసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఓటమి చెందితే ప్రజలకు సమాధానం చెప్పుకోలేమన్న భయంతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అక్కడి కలెక్టర్, డీఐజీ, డీఎస్పీ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారని విమర్శించారు. జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం గుండాలను తీసుకువచ్చి స్థానిక ఓటర్ స్లిప్పులను లాక్కుని ఓట్లు వేయించారన్నారు. ఓటర్లు ప్రశ్నిస్తే వారిని పోలీసులు భయభ్రాంతులకు గురిచేశారన్నారు.

గూడెంలో ఏబీసీడీ ట్యాక్స్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో శాసనసభ్యుడి ఆధ్వర్యంలో ఏబీసీడీ ట్యాక్స్‌లు వసూలు చేస్తున్నారని కొట్టు ఆరోపించారు. ఏ అంటే అబ్బాయి ట్యాక్స్, బీ అంటే బొలిశెట్టి ట్యాక్స్, సీ అంటే కమిషనర్ ట్యాక్స్, డీ అంటే డెవలప్‌మెంట్ ట్యాక్స్ అని అన్నారు. ఏ పని కావాలన్నా ఏదో ఒక ట్యాక్స్ కట్టాల్సిందే అన్నారు. ఇటీవల అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే అబ్బాయి ట్యాక్స్ కట్టి వారు తప్పించుకున్నారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి జనసేనకి చెందిన నాదెండ్ల మనోహర్ చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరిని పేకాట క్లబ్బులు పెట్టుకునేందుకు అనుమతిస్తామని ఎర చూపి జనసేనలో చేర్చుకున్నారని విమర్శించారు. జెడ్పీటీసీ సభ్యులు రావాల్సిన బకాయిలు ఇస్తారన్న ఆశతోనే జనసేనలో చేరారని తెలిపారు. కొలుకులూరి ధర్మరాజు, ముప్పిడి సంపత్‌కుమార్, కర్రి భాస్కరరావు, జిడ్డు హరిబాబు, బండారు నాగు పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి' ప్రారంభం



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): మహిళలకు ఉచిత బస్సులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించింది. భీమవరం కొత్త బస్టాండ్ ఆవరణలో పథకాన్ని రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ, కలెక్టర్ సీహెచ్ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమైక్యతకు పాటుపడాలి



గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు టౌన్: దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పోలీసులు కృషి చేయాలని అన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు (టూటౌన్): యువత దేశభక్తితో పాటు స్ఫూర్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి అన్నారు. ఏలూరులోని జిల్లా కోర్టు కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కాని దేశంలో అంతర్గతంగా భద్రత, అభివృద్ధి మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

- అంబరాన్నంటిన సంబరాలు
- పంద్రాగస్టు వేడుకల్లో చిన్నారులు



భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు. చిత్రంలో కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మి

భీమవరం: భీమవరం కలెక్టరేట్ వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ సీహెచ్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మితో కలిసి పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.

అవార్డుల ప్రదానం

జిల్లాలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారి కుటుంబాలను సత్కరించారు. ప్రజాసేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలు, దాతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. పలు రంగాల్లో ప్రతిభ కనబర్చిన సేవకులు, అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసా పత్రాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఉత్తమ ప్రతిభను చూపిన పోలీసులకు పతకాలను బహూకరించారు.

స్టాల్స్ సందర్శన : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ శాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ–సమగ్ర శిక్ష, సహిత విద్యా–సమగ్రశిక్ష, వ్యవసాయశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఉద్యాన శాఖ, రాష్ట్ర సూక్ష్మ సేద్య పథకం, ఎస్ఈఆర్‌పీ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పరిశ్రమల కేంద్రం, యూనియన్ బ్యాంకు లీడ్ బ్యాంకు డిపార్ట్‌మెంట్, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటుచేయగా మంత్రి నిమ్మల పరిశీలించారు.

ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. వైద్యారోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యాశాఖ, ఎస్ఈఆర్‌పీ–జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గృహ నిర్మాణ శాఖ, రవాణా శాఖల శకటాల ప్రదర్శన, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జంతు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

దేశభక్తిని చాటేలా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ఉత్తేజాన్ని రేకెత్తించాయి. వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ, జేసీ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీఓ ప్రసన్నకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి లక్ష్యం : జిల్లాలో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటి పలు పనులు చేయాల్సి ఉందని, భవిష్యత్తులో జిల్లాకు అవసరమైన వనరులు కల్పించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి స్థిరమైన అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



సమైక్యత చాటుతూ.. తణుకు ఎస్‌సీఎం డిగ్రీ కాలేజీ విద్యార్థినుల పరేడ్



దేశభక్తిని పెంపొందిస్తూ.. పోలీసుల గౌరవ వందనం



దేశం మనది.. త్యాగం మనది.. చిన్నారుల నృత్య ప్రదర్శన



భళా.. సాంస్కృతిక హేళ.. రింగులతో నృత్యాలు



భారత్ మాతాకీ జై.. చిన్నారుల ప్రదర్శన

తాగునీటికి ఇక్కట్లు



వాటర్ టిన్నులు లేకుండా ఖాళీగా ఉన్న కుర్చీలు

భీమవరం కలెక్టరేట్ వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తాయి. ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోగా.. పథకాలను ప్రదర్శించే శకటాల సంఖ్య బాగా తగ్గింది. అలాగే విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రాంగణం వద్ద మంచినీటి కోసం ఇబ్బందులు తప్పలేదు. వాటర్ టిన్నులు కొద్దిసేపటికే ఖాళీ అయ్యాయి. ప్లాస్టిక్ నిషేధం అని పెద్ద ఎత్తున ప్రచారం చేసినా అధికారులకు మాత్రం ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు అందించారు. అలాగే ఓ పక్క వేడుకలు జరుగుతుండగానే.. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మొక్కలను వాహనంలోకి ఎక్కించి తరలించడం విశేషం. వేడుకలకు పెద్దగా ప్రజలు హాజరుకాలేదు.



వేడుకలు జరుగుతుండగానే మొక్కలను వాహనంలోనికి ఎక్కిస్తున్న దృశ్యం

● గొప్పలకు పోయి తిప్పలు





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శకటాల ప్రదర్శనలో రాజకీయ నాయకుల ప్రాపకం కోసం పోయి అధికారులు అభాసుపాలయ్యారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేస్తుందని చూపించడానికి ఎద్దులతో కూడిన బండిని తయారుచేశారు. అయితే దీనిని వేదిక వద్దకు తీసుకు వచ్చేసరికి ఓ ఎద్దు బొమ్మ కాలు విరిగిపోయింది. దీంతో బండిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో తెలియక సిబ్బంది అవస్థలు పడ్డారు. చూసిన వారు గొప్పల కోసం వెళితే తిప్పలు ఎదురయ్యాయని నవ్వుకున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్/ ఏలూరు

కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

భీమవరం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నిరంకుశ పాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చినమిల్లి వెంకటరాయుడు విమర్శించారు. శుక్రవారం రాయలంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి అరాచక పాలనకు పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలే నిదర్శనమన్నారు. అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన చంద్రబాబు గద్దెనెక్కిన తర్వాత హామీలు అమలుచేయాలని అడిగిన వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారన్నారు. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రానీయకుండా రిగ్గింగ్ చేసి గెలవడం హేయమన్నారు. సామాన్యులు ఓటు వేసే పరిస్థితి లేకుండా చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి ప్రజావ్యతిరేక పాలనను ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. పార్టీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల మట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఉప ఎన్నికల్లో కూటమి నాయకుల తీరును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని తెలిపారు. పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, చిరుగుపాటి సందీప్, మానుకొండ ప్రదీప్, గాదిరాజు రామరాజు, కోడే యుగంధర్, గంటా సుందరకుమార్, పాలవెల్లి మంగ, పెచ్చెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటరాయుడు, ఉమాబాల

తమ్మిలేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి

చాట్రాయి: వర్షాలకు మండలంలోని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతోంది. మండలంలో గురువారం రాత్రి నుంచి భారీ వర్షం కురవడంతో చెరువులు, కాలువల్లోకి వరద నీరు చేరుతుంది. రేగడి వాగు, నల్లవాగు, ఉప్పు వాగుల్లో వరద పెరుగుతోంది. ప్రస్తుతం 3,400 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి చేరుతుందని టీఆర్‌పీ ఏఈ కడిమె లాజరుబాబు తెలిపారు.

త్యాగధనుల స్ఫూర్తి.. స్వాతంత్ర్య దీప్తి



తణుకు అర్బన్: తణుకులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న మాజీ మంత్రి కారుమూరి



నరసాపురం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు ముదునూరి

నరసాపురం/తాడేపల్లిగూడెం అర్బన్/తణుకు అర్బన్: ఎందరో మహానుభావుల బలిదానాలు, ప్రాణత్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్య భారతాన్ని వారి స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురంలోని పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 70 అడుగుల జాతీయ పతాకంతో పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ర్యాలీ చేశారు. స్వాతంత్ర్య నాయకులను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తణుకులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.



తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు



పేరుపాలెం నార్త్ గ్రామంలో మద్యాన్ని విక్రయిస్తూ..

నరసాపురం రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం నాడు మద్యం అమ్మకాలపై నిషేధం ఉన్నా మొగల్తూరు మండలంలో మాత్రం విచ్చలవిడిగా అమ్మకాలు సాగాయి. అధికారులకు విషయం తెలిసినా కన్నెత్తి చూడలేదు. మొగల్తూరు మండలంలోని పేరుపాలెం నార్త్ గ్రామంలో శుక్రవారం మందుబాబులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన బ్రాండ్లు అందుబాటులో ఉండటం గమనార్హం. అలాగే మాంసాహారం కూడా అందుబాటులోనే ఉంది. దీంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజునా మద్యం విక్రయాలు యథేచ్ఛగా జరగడంతో ప్రజలు ముక్కున వేలేసుకున్నారు.

79వ స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా వివిధ శాఖల్లో మెరుగైన ప్రతిభ కనబర్చిన ఉద్యోగులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. భీమవరంలో జరిగిన కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.
– భీమవరం (ప్రకాశంచౌక్)

సేవలకు ప్రశంసలు



మంత్రి రామానాయుడు, కలెక్టర్ నాగరాణి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు



కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి(ఆర్డీఓ), కౌసర్‌బనో (ఆర్డీఓ), జెడ్.వెంకటేశ్వరరావు(అగ్రికల్చర్ జేడీ), డాక్టర్ కె.మురళీకృష్ణ (డీహెచ్), ఇ.నారాయణ (డీఈఓ), జి.గీతాబాయి (డీఎంఅండ్‌హెచ్ఓ), జి.పిచ్చయ్య(హౌసింగ్ ఈఈ), కె.అప్పారావు(డ్వామా పీడీ), యు.మంగపతి(ఇండస్ట్రియల్ జిల్లా అధికారి), ఎంవీఎస్ వేణుగోపాల్(డీఆర్డీఏ పీడీ)



ఎ.లక్ష్మి(లేబర్ అసిస్టెంట్ కమిషనర్), సరోజని(డీఎస్ఓ), శ్రీవేద(డీఎస్పీ), శ్రీనివాస్(ఎంవీఐ), తేజ(ఎంవీఐ), గ్రంధి పవన్(తహసీల్దార్), తిరుపతిరాజు(డీఈఓ, సూపరింటెండెంట్), జి.రవికుమార్(తహసీల్దార్), రవికుమార్(కలెక్టరేట్), జయసూర్య(డీఎస్పీ)



వెంకటేశ్వరరావు(సీఐ), శ్రీనివాస్(ఎస్సై), నాగరాజు(ఎస్సై), దాలయ్య(ఏఎస్సై), కిషోర్(తహసీల్దార్), రాకేష్(డీటీ), సీహెచ్ గోపాలకృష్ణ (వీఆర్వో), మేళం దుర్గా ప్రసాద్ (ట్రిబ్యునల్ మెంబర్), మళ్ల తులసీరాం, కిషోర్(కలెక్టరేట్), శ్రీనివాస్(డీఈ), సీహెచ్ మోహన్, పాషా, ఆది (కలెక్టరేట్), ప్రసాద్, శ్రీకాంత్



అప్పారావు, ఐఆర్‌కె రాజు, శ్రీరామరాజు, జోగివర్మ, సీహెచ్ కృష్ణంరాజు, ఆనంద్, చంటి, వై.దోసిరెడ్డి, సీహెచ్ సూర్యప్రకాష్, బుద్దా మహాలక్ష్మి, నగేష్, లక్ష్మి, డాక్టర్ లక్ష్మణ్, రవితేజ, సంధ్య, గుబ్బల ప్రసాద్, భాస్కర్



సత్యవతి, గీతావాణి, కె.నాగరాజు, రాజేష్, వెంకటరామరాజు, భగవాన్, లక్ష్మీమౌనిక, డాక్టర్ మల్లిఖార్జున్, కనకరాజు, చంద్రశేఖర్, విజయలక్ష్మి, కె.శ్రీనివాస్, ఎ.ఎస్.ఆర్ రెడ్డి, బి.శ్రీనివాసరావు, కె.రాంబాబు, బి.వేణుగోపాలరావు



ఎం.నాగేశ్వరరావు, ఎంవీ అప్పారావు, ఎ.వి.నర్సింహరావు, సీహెచ్ కృష్ణ, ఎం.ఆదినారాయణ, కె.ఉమామహేశ్వరి, కె.అంజిబాబు, ఎస్.పేరినాయుడు, పీవీఎన్ సుబ్రహ్మణ్యం, ఎన్.రామకృష్ణ, ఆర్.మధుసూధనరావు, వి.జి.ఎస్ కుమార్, ఎన్.గాలియ్య, పీఎస్ఎన్ రాజు, ఎం.బాబూరావు, ఆర్.వెంకటేశ్వరరావు



ఎం.నర్సింహరావు, పి.కుటుంబరావు, ఎ.శ్రీనివాసరావు, జి.శ్రీరామశేఖర్, కె.ఎన్ మునీంద్రరావు, జి.శ్రీనివాస్, డి.వెంకటేశ్వరరావు, ఎం.సుదర్శనరావు, టి.కాంతారావు, షణ్ముఖరావు, శేషవేణి, పి.కన్నయ్య, మురళీకృష్ణ, సుజాత, మహ్మద్, ఆర్.విజయ్‌కుమార్

క్లుప్తంగా

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ వారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. 1000 మంది మహిళ భక్తులు ఈ వ్రతంలో పాల్గొన్నారు. వ్రతములో పాల్గొన్న మహిళ భక్తులకు మావుళ్ళమ్మ అమ్మవారి పుట్టింటి వారు మెంటే వంశస్తులు చీరలు బహుకరించారు. అనంతరం 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు.



మావుళ్లమ్మ ఆలయంలో వ్రతాలు చేస్తున్న మహిళలు

నిండా ముంచిన గోస్తనీ

ముంపు బారిన వరినాట్లు

పెనుమంత్ర: బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెనుమంత్ర మండలంలోని గోస్తిని, గొంతేరు, భగ్గేశ్వరం మురుగు కాల్వలు పొంగి ప్రవహించడంతో వరి నాట్లు నీట మునిగాయి. గోస్తనీ పరివాహక ప్రాంతంలో నత్తారామేశ్వరంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం నీట మునగగా, జుత్తిగలో శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయాల్లోకి వరదనీరు ప్రవేశించింది. గోస్తనీ మురుగు కాలువలో కిక్కిస, గుర్రపు డెక్క పెరిగిపోవడంతో మురుగు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి ఎస్.ఇల్లిందలపర్రు, మల్లిపూడి, జుత్తిగ, నత్తా రామేశ్వరం వెలగలవారి పాలెం, పెనుమంత్ర, మాముడూరు గ్రామాలకు చెందిన సుమారు 1000 ఎకరాల్లోని వరినాట్లు నీట మునిగాయి. గోస్తినిలో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని 20 రోజుల క్రితం ప్రారంభించినప్పటికీ నత్త నడకన సాగుతోంది. దీంతో దిగువ భాగంలోని నత్త రామేశ్వరం, జుత్తిగ, వెలగలవారిపాలెం, పెనుమంత్ర, గరువు గ్రామాల మధ్య చెత్త పేరుకుపోయి మురుగునీరు వెళ్లకపోవడంతో పల్లపు ప్రాంతాల్లోని పంట పొలాలు నీటమునిగాయి. వరినాట్లు నీట మునిగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. చెత్త తొలగింపు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భగ్గేశ్వరం మురుగు కాలువ కూడా ఆక్రమణకు గురై పూడుకుపోవడంతో అలమూరు, వెలగలేరు గ్రామాలకు చెందిన పల్లపు పొలాలు నీట మునిగాయి.



మల్లిపూడిలో నీట మునిగిన వరినాట్లు



అలమూరులో నీట మునిగిన వరినాట్లు



నత్తారామేశ్వరంలో ముంపులో శ్రీరామలింగేశ్వర ఆలయం



జుత్తిగ–పెనుమంత్ర మధ్య గోస్తనీలో పేరుకుపోయిన కిక్కిస, గుర్రపు డెక్క

నీటమునిగిన వరిచేలు



నాచుగుంట ఆయకట్టులో రైల్వే ట్రాకును ఆనుకుని మునిగిన పొలాలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. మేజరు మురుగుకోడు, పందికోడు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మీడియం డ్రెయిన్లు రంగారావు కోడు, రాచకోడు, సంతకోడు, లింగం కోడు, ఆస్మాకోడు నిండుగా ప్రవహిస్తున్నాయి. దాంతో వేలాది ఎకరాలు నీటమునిగాయి. వీపీ పురం, కాగుపాడు, కాకర్లమూడి, దొంతవరం, రావులపర్రు, రామన్నగూడెం, కైకరం ఆయకట్టులో పంటపొలాలు నీటమునిగి ఉన్నాయి. పంటచేల నుంచి నీరు కొల్లేరు వైపు ప్రవహిస్తోంది. నారాయణపురం ఆర్అండ్‌బీ రోడ్డు, యర్రమళ్ల, వెల్లమిల్లి, ఎ.గోకవరం రోడ్లపై నీరు ప్రవహిస్తోంది. మెట్ట ప్రాంతంలోని 22 మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండిపోయాయి. నాచుగుంట పట్టిమ చెరువు, ఉంగుటూరు ఎర్ర చెరువు, వెల్లమిల్ల చెరువు, నల్లమాడు చెరువు, గోపినాథపట్నం పెద్ద చెరువు నిండి పొంగి పొర్లుతున్నాయి. రెండు రోజుల్లో నీరు లాగితే రైతులు ఊపిరి పీల్చుకుంటారు. లేకుంటే నష్టపోయే పరిస్థితి నెలకొంది.



కాకర్లమూడి ఆయకట్టులో మునిగిన పంట చేలు

కన్నాపురంలో వ్యక్తి ఆత్మహత్య

కొయ్యలగూడెం: ఇచ్చిన బాకీలు వసూలు కాకపోవడంతో మనస్తాపానికి గురైన కన్నాపురం గ్రామానికి చెందిన మజ్జి నరసింహారావు (40) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొందరికి నరసింహరావు అప్పు ఇవ్వగా, అవి వసూలు కాకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నించాడు. గురువారం రాత్రి వాట్సాప్‌లో తన కుటుంబ సభ్యులకు ఆత్మహత్య చేసుకుంటున్నానని మెసేజ్ చేశాడు. మృతుడు తండ్రి సత్యనారాయణ, బంధువులు నరసింహారావు కోసం వెతుకుతుండగా గ్రామ శివారులోని ఓ రైతుకు చెందిన బావి వైపు వెళ్ళినట్లు తెలుసుకున్నారు. అక్కడికి వెళ్లేసరికి వారిని చూసిన నరసింహారావు వెంటనే బావిలోకి దూకేశాడు. దీంతో స్థానికుల సాయంతో బయటకు తీసుకొచ్చి హాస్పటల్ కు తీసుకువెళ్లగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న నరసింహారావు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఎంఎం.పురం గ్రామానికి చెందిన బూర్ల మహేష్‌కుమార్(35) అక్కడికక్కడే చనిపోయాడు. మహేష్‌కుమార్ బైక్‌పై తణుకు వెళ్తుండగా కైకరం శివారులో వెనుక నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న కారు బలంగా ఢీకొనడంతో అక్కడకక్కడే మరణించాడు. కారు డ్రైవరు నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

16 మద్యం సీసాల స్వాధీనం

కైకలూరు: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం విక్రయాలు నిషేధం. అయినప్పటికీ బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ప్రత్యేక బృందం దాడులు చేసి శుక్రవారం పట్టుకుంది. అధికారుల వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం కాకరవాడకు చెందిన కాగిత నాగేశ్వరరావు నుంచి 9 క్వార్టర్ బాటిల్స్, మండవల్లి మండలం భైరవపట్నంలో వలపుల చంద్రరావు నుంచి 7 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 సందర్భంగా గురువారం రాత్రి 10 గంటల నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు నియోజకవర్గంలో 22 మద్యం దుకాణాలకు సీజ్ వేశామన్నారు.

యువకుడిని కాపాడిన పోలీసులు



గురువెల్లిరాజును కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన పోలీసులు

భీమడోలు: మనో వైకల్యంతో బాధపడుతూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడిని శుక్రవారం సాయంత్రం భీమడోలు పోలీసులు కాపాడారు. పూళ్ల గ్రామానికి చెందిన గురువెల్లి రాజు తాపీ పని చేసేవాడు. ఇటీవల మద్యానికి బానిస కావడంతో తల్లి మందలించింది. దీనితో రాజు చనిపోతానంటూ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు, బంధువులు పోలీస్ టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్, ఏఎస్సై వెంకటేశ్వరరావు హుటాహుటిన పూళ్ల వెళ్లి అతని ఆచూకీ కోసం ప్రయత్నించారు. రైల్వే స్టేషన్‌లో ఆత్మహత్యయత్నానికి సిద్ధంగా ఉన్న రాజును వారు పట్టుకున్నారు. అతనికి భోజనం పెట్టించి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఉంగుటూరు: మండలంలోని వెల్లమిల్లిలో పాఠశాల వద్ద జెండా ఆవిష్కరణకు ఉపయోగించిన ఐరన్ పైపు శుక్రవారం సాయంత్రం దించబోతుండగా.. పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు మీద పడటంతో షాక్‌కు గురై ఉసురుమర్తి భీమరాజు(49) అక్కడకక్కడే మృతిచెందాడు. భీమరాజుకు కుమరుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

ద్వారకాతిరుమల: బైక్‌పై వేగంగా వెళుతున్న యువకుడు ముందు వెళుతున్న టీవీఎస్ మోపెడ్‌ను, ఆ తరువాత డివైడర్‌ను ఢీకొట్టి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మోపెడ్ నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావుపేటలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. భీమడోలు గ్రామానికి చెందిన మీసాల జగదీష్(25)కు ఏడాది క్రితం వివాహమైంది. జగదీష్, అతని అన్నయ్య ద్వారకాతిరుమలలోని స్వీట్లు తయారు చేసే పని చేస్తున్నారు. ఉదయం పనికి వెళ్లిన జగదీష్ తరువాత కడుపులో నొప్పిగా ఉందని చెప్పి, రూంకి వెళ్లి పడుకున్నాడు. మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు భీమడోలు బయల్దేరాడు. ముందు వెళ్తున్న మోపెడ్‌ను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ క్రమంలో మోపెడ్‌తో సహా దానిపై వెళ్తున్న ఫణి, అతని తాతయ్య రోడ్డుపై పడిపోయారు. తీవ్రంగా గాయపడ్డ జగదీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఫణికి తీవ్ర గాయాలుపాలు కాగా, అతని తాతయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని సీఐ యుజే విల్సన్, ఎస్సై టి.సుధీర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ఘటనా స్థలంలో జగదీష్ మృతదేహం

ఘర్షణలో వ్యక్తి మృతి

నూజివీడు: గేదెలు కట్టేయడానికి గుంజ పాతే విషయమై ఇద్దరు ఘర్షణ పడగా అందులో ఒకరు మృతి చెందిన సంఘటన నూజివీడు మండలం జంగంగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జంగంగూడెం ఎస్సీ ఏరియాలో తొమ్మండ్రు ఏసోబు(64), ముళ్లపూడి దేవసహాయం (62) కుటుంబాలు పక్కపక్కనే నివసిస్తున్నాయి. ఉదయం 9 గంటల సమయంలో దేవసహాయం స్థలం సరిహద్దులో గుంజను పాతుతుంటే అక్కడ పాతడానికి వీల్లేదంటూ ఏసోబు అడ్డు వెళ్లాడు. దీంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దేవసహాయం భార్య కూడా వచ్చి ఘర్షణకు దిగింది. దేవసహాయం తన చేతిలో ఉన్న గడ్డపలుగును వెనకకు తిప్పి ఏసోబు డొక్కలో పొడవడంతో కింద పడిపోయాడు. ఇదే సమయంలో ఏసోబు భార్య అక్కడికి వచ్చి తన భర్తను ఇంటిలోకి తీసుకెళ్లి పడుకోబెట్టగా వెంటనే మృతిచెందాడు. ఈ విషయం తెలిసి రూరల్ ఎస్ఐ జ్యోతిబసు సిబ్బందితో గ్రామంలోకి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. తన భర్తను గడ్డపలుగుతో పొడవడంతో మృతిచెందాడని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన తొమ్మండ్రు ఏసోబు

క్లుప్తంగా

సర్వమంగళమ్మకు విశేష పూజలు



విశేష అలంకరణలో సర్వమంగళ అమ్మవారు

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక శంకరమఠంలో ఉమా చంద్రమౌళీశ్వర స్వామికి, సర్వమంగళ అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఆదిశంకరాచార్యలకు విశేష అర్చనలుచేశారు. అమ్మవారికి విశేష సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. గరికపాటి బాపయ్యశర్మ పర్యవేక్షించారు. శంకరమఠం సభ్యులు రూ.75 వేలు విలువైన వెండి కంచం శంకరమఠంనకు బహుకరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

బలుసులమ్మ ఆలయం వద్ద

పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ ఆలయం వద్ద శ్రావణ శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో అన్నసమారాధన గావించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



పేద మహిళకు కుట్టు మిషన్ అందజేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో లయన్ పేరూరి కాశయ్య, లయన్ మదన్మోహన్ అగర్వాల్ ఆర్థిక సహకారంతో పేద మహిళకు జీవన భృతి నిమిత్తం కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిన్నం జగదీష్, సెక్రటరీ త్రిమూర్తులు, జనతా డాక్టర్ ఎల్ఎస్వీ నాగేశ్వరరావు, సీనియర్ లయన్ గరికపాటి బాపయ్యశర్మ, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు వైద్యుడు భాస్కరరావు మృతి



జీఆర్కే భాస్కరరావు

తణుకు అర్బన్: తణుకుకు చెందిన సీనియర్ మత్తు వైద్యులు డాక్టర్ గద్దె రామకృష్ణ భాస్కరరావు (75) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో తణుకు, విజయవాడ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వైద్యుడు తుదిశ్వాస విడవడంతో తణుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. తణుకు పట్టణానికి సీనియర్ మత్తు వైద్యనిపుణులుగా గత 50 ఏళ్లుగా సేవలందిస్తున్న భాస్కరరావు మృతి కుటుంబసభ్యులతో పాటు వైద్యరంగాన్ని కూడా తీవ్రంగా వేదించింది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శుక్రవారం భౌతికకాయానికి తణుకులో అంత్యక్రియలు నిర్వహించారు. భాస్కరరావు సేవలను ఐఎంఏ వైద్యులు కొనియాడారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం

- తాడేపల్లిగూడెం, తణుకులో మిన్నంటిన స్వాతంత్య్ర సంబరాలు
- పాల్గొన్న మాజీమంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు



తాడేపల్లిగూడెం అర్బన్: వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తణుకు అర్బన్: తణుకులో స్వాతంత్య్ర సమరయోధుల పార్కులో యోధుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కారుమూరి, పార్టీ శ్రేణులు



అత్తిలి: వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ



ఇరగవరం: ఎంపీడీవో కార్యాలయంలో దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



పెంటపాడు: స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాడేపల్లిగూడెం అర్బన్: ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్య్ర భారతాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం జాతీయ పతాకాన్ని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దౌర్జన్యపాలన సాగుతుందని కూటమి ప్రభుత్వం అరాచక చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమం అందించే దిశగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వాస్తవాలు ప్రజలకు చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ప్రజల ఆశలను చంద్రబాబునాయుడు తుంగలో తొక్కుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు ఏనాడు నిజాయితీగా అధికారంలోకి రాలేదని మోసపూరితంగానే అధికారంలోకి వచ్చాడన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న విధంగా మళ్లీ వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొలుకులూరి ధర్మరాజు కర్రి భాస్కరరావు, కారింకి వీర్రాజు, బండారు నాగు, జిడ్డు హరికృష్ణ, బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, షేక్ నౌషద్, సిర్రాపు శాంతకుమార్, తరగపూడి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛాజీవితం

తణుకు అర్బన్: ధీరుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితానికి నిదర్శనమని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక బ్యాంక్ కాలనీలోని స్వాతంత్య్ర సమరయోధుల ఉద్యానవనంలో ఉన్న మహనీయుల విగ్రహాలకు ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం చేసిన ఉద్యమంలో తణుకుకు చెందిన వీరులు ఉండడం మన అదృష్టంగా భావించాల్సి ఉందని అన్నారు. స్వాతంత్య్రోద్యమంలో తణుకు గడ్డ పాత్ర కూడా ఉందనే ఊహే ఎంతో గర్వంగా ఉందని, అటువంటి మహనీయులను నిత్యం మననం చేసుకోవాలన్నారు. ఉద్యమంలో ఆంగ్లేయులపై పోరాడి జైలు జీవితాన్ని అనుభవించిన ప్రతి ఒక్కరి జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

పార్టీ కార్యాలయంలో..

తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మారిశెట్టి శేషగిరి, వడ్డూరి సీతారామ్, జల్లూరి జగదీష్, మెహర్ అన్సారీ, నూకల కనకదుర్గ, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, నత్తా కృష్ణవేణి, పొట్ల సురేష్, జంగం ఆనంద్‌కుమార్, పైడి సాయిసూర్య, గెద్దాడ శ్రీకాంత్, పుల్లెపు సూర్యచంద్రరావు, బిరుదుకోట చింతన్న, కొమ్మోజు రామకృష్ణ, మమతాయాదవ్, నాసరి పార్థసారధి పాల్గొన్నారు. అలాగే తణుకు పట్టణంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తణుకు బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు. తణుకు సజ్జాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ కృష్ణంరాజు జాతీయజెండాను ఆవిష్కరించారు. సజ్జాపురం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, తణుకు సీనియర్స్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు.



తాడేపల్లిగూడెం: నిట్‌లో స్వాతంత్య్ర వేడుకలు



తణుకు అర్బన్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న కామేష్



ఇరగవరం: విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



తాడేపల్లిగూడెం(టీఓసీ): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు



తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులకు కంచాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు బండి గణపతిరావు

విద్యార్థులు జాతీయభావం పెంపొందించుకోవాలి

తాడేపల్లిగూడెం: విద్యార్థులు జాతీయభావం పెంపొందించుకోవాలని నిట్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ దినేష్ శంకరరెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ రవికిరణ్ శాస్త్రి, కె హిమబిందు, వి.సందీప్, జయరామ్, కార్తీక్ శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

అత్తిలి: మండలంలో వాడవాడలా 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అత్తిలి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం పోరాడిన త్యాగధనుల జీవిత చరిత్రను భావితరాలకు అందించడం ద్వారా వారిలో దేశ భక్తిని పెంపొందించాలని అన్నారు. గాంధీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బుద్ధరాతి భరణీ ప్రసాద్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, యువజన విభాగం అధ్యక్షుడు గారపాటి నాగరాజు, వాణిజ్య విభాగం ప్రచార కార్యదర్శి కంకటాల సతీష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు, కాసగాని చిన్నా, గంటానాగరాజు, దిరిశాల నాగబాబు, మద్దాల బాపిరాజు, చిటకన వెంకట్రావు, కట్టా అప్పన్న, రాయుడు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అత్తిలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసర్పంచ్ గంటావిజేత నాగరాజు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై పి ప్రేమరాజు జాతీయ జెండాను ఎగురవేసారు. బల్లిపాడు శ్రీమదనగోపాల్ స్కూల్‌లో గ్రామ ప్రముఖులు గారపాటి ధర్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తిరుపతి శ్రీనివాస్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

ఇరగవరం: మహనీయుల త్యాగఫలమూ భారతదేశమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని 21 గ్రామాల్లో పంచాయతీ,సచివాలయల వద్ద ఆస్పత్రులు, పాఠశాలలు వద్ద, ఇరగవరంలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాలల్లో విద్యార్థి, విద్యార్థినీలకు స్వాతంత్య్ర వేడుకల పై కల్చరల్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వేగురవేసి అనంతరం ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగ తాయారు మాట్లాడుతూ ప్రజలందరూ గాంధీయ మార్గాన్ని అనుసరించి దేశ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామా, మండల స్థాయి అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాంతంత్య్ర దినోత్సవ వేడుకలు

పెంటపాడు: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టీవీ సత్యనారాయణ, ఆయా పంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో జెండావందన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలంపురంకు చెందిన వెంకటరమణ చారిటీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొలనువాడ పెదకృష్ణంరా జు చేస్తున్న సామాజిక సేవలకు గాను జిల్లా కలెక్టర్ నాగరాణి, మంత్రి నిమ్మల రా మానాయుడు చేతు ల మీదుగా ఉత్తమ అవార్డును భీమ వరంలో అందజేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: దేశ స్వాతంత్య్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలను భావితరాలు స్మరించుకోవాలని పలువురు వక్తలు కొనియాడారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొండ్రుప్రోలు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల వద్ద విద్యార్థులకు కంచాలు అందజేశారు. హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కడియద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7, 10వ తరగతి విద్యార్థులకు పరిమి భూపయ్య, మద్దిపాటి సత్యనారాయణ, దారపురెడ్డి వెంకటేశ్వరరావు (చిన్న), గట్టిం దుర్గారావు సహకారంతో ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. సర్పంచ్ యాతం కోటేశ్వరి, హెచ్ఎం పరిమి సుబ్బలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ గట్టిం మణికంఠేశ్వర స్వామి, గట్టిం దుర్గారావు, చీమకుర్తి రవితేజ తదితరులు పాల్గొన్నారు. పుల్లాయగూడెంలో ఎమ్పీటీసీ మార్లపూడి సుబ్బారావు, మాధవరంలో సర్పంచ్ ముప్పి డి సూర్యకుమారి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆరుళ్లలో మాజీ సర్పంచ్ గూడవల్లి నాగేశ్వరరావు విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, స్వీట్లు పంచారు. నందమూరులో సర్పంచ్ వరలక్ష్మి పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు.

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ కమీషనర్ యేసుబాబు అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాష జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ, అదనపు సివిల్ జడ్జి కె.లలితాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శిరిగినీడి విజయకృష్ణ, జనరల్ సెక్రటరీ పెదగాడి భూపాల్‌లు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, కోర్టు గుమాస్తాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపాయిపేటలో..

భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో సిపాయిపేటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నాయకులు డి.సోమసుందర్, పాలూరి లక్ష్మణరావు, ఓసూరి వీర్రాజు, హరీష్, ఆదినారాయణ. కార్మికులు పాల్గొన్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హెచ్ఎం ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిరంతర కృషితో ఉన్నత శిఖరాలు



మోదుగ గుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: చదువు పట్ల నిరంతర కృషి చేస్తే ఉన్నత శిఖరాలు సాధ్యమని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై జి.మురళీమోహన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మోదుగ గుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యంపై దృష్టి సారించాలన్నారు. తద్వారా భవిష్యత్ బంగారంగా మారుతుందన్నారు. ఎస్సై దొరబాబు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధ్యమన్నారు. అనంతరం డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాలు- డ్రగ్స్ నిర్మూలనలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సర్పంచ్ కట్టా సత్యవతి, ఉప సర్పంచ్‌వల్లేపల్లి సత్యనారాయణ, ఎమ్పీటీసీ సభ్యుడు దండుబోయిన విజయదుర్గ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పీఈటీ బడుగు చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ దండ్రు బుచ్చన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవం



స్వాతంత్య్ర వేడుకలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ ఎస్.ఉమా శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. దేశ భక్తి గీతాలు, నృత్యాలు చేశారు. ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులచే స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

డిజిటల్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి



బార్ అసోసియేషన్ భవనంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న అదనపు జిల్లా జడ్జి సికిందర్ భాష

తాడేపల్లిగూడెం (టీఓసీ): డిజిటల్ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ భవనంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభించారు. లైబ్రరీకి కావాల్సిన కంప్యూటర్స్, ప్రింటర్‌లను దాత, బార్ కౌన్సిల్ సభ్యులు కీర్తి రామ జోగేశ్వరరావు అందజేశారు. పదకొండవ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాష ప్రారంభించారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సూర్య కిరణ్ శ్రీ, అదనపు సివిల్ జడ్జి కె.లలితాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శిరిగినీడి విజయకృష్ణ, జనరల్ సెక్రటరీ పెదగాడి భూపాల్, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, కోర్టు గుమాస్తాలు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడెంలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో శ్రీ శక్తి ఉచిత బస్సు సర్వీసును స్థానిక బస్సు డిపో ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. కూటమి నేతలు ఈతకోట తాతాజీ, వలవల బాబ్జీ, అధికారులు మునిసిపల్ కమీషనర్ ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు హాజరైయారు. ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ఏడీఎల్ సుధారాణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పంటల బీమా గడువు పెంపు

తాడేపల్లిగూడెం రూరల్: సార్వా పంటకు సంబంధించిన పంటల బీమా గడువును ఈ నెల 30వ తేది వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయాధికారి నారాయణరావు తెలిపారు. శుక్రవారం రాత్రి ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రుణా లు తీసుకున్న రైతులకు బ్యాంకుల ద్వారా, రుణాలు తీసుకోని రైతులు గ్రామాల్లో ఆర్ఎస్కేలను సంప్రదించి బీమా చేయించుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ప్రత్తిపాడులో ఘనంగా శ్రావణలక్ష్మి వ్రతాలు

పెంటపాడు: మండలంలోని ప్రత్తిపాడు వై. జంక్షన్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా శ్రావణలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్యం మహిళలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.